సంపుటి :02 సంచిక :181 పేజీలు :06 వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

బుధవారం 10, సెప్టెంబర్ 2025



ఉప ఎన్నిక బరిలో

## గోపీనాథ్ సతీమణి సునీత

- దాదాపు ఖరారు చేసిన బీఆర్ఎస్?
- హీటెక్కనున్న జూబ్లీహిల్స్ బై ఎలక్షన్


4



## రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వెల్లడి
- రూ.14.75 కోట్లతో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

05



# ఒక్క క్షణం.. ఆలోచించండి !

- నిందలు, ఒత్తిళ్ల కారణంగా పెరుగుతున్న సూసైడ్స్
- ఘటనల్లో 30శాతం ఘటనలకు కుటుంబ కలహాలే కారణం
- తాజాగా వన్‌లైఫ్ సంస్థ వెల్లడించిన గణాంకాల్లో విస్తుపోయే విషయాలు
- సంస్థకు సంబంధించిన హెల్ప్‌లైన్‌కు పదేళ్లలో 1.5 లక్షల ఫోన్‌కాల్స్
- రోజుకు సగటున 65 కాల్స్.. ప్రభుత్వాలను చొరవ చూపాల్సిందే..
- నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

సమస్యలకు ఆత్మహత్యలకు పరిష్కారం కాదు..

వరంగల్‌లోని గిర్మాజీ పేటకు చెందిన ఎంబీఏ విద్యార్థి పోలుసాయి రమణ వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఓ రాజకీయ నాయకుడి వేధింపులతో నల్లబెల్లి తహసీల్దార్ కార్యాయలంలో జూనియర్ అసిస్టెంట్ కల్పన ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇవి తాజా ఘటనలు మాత్రమే.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిత్యం ఏదో ఒకచోట ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఘటనల వెనుక కారణం ప్రధానంగా మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, ఎదుటి వారు వేసే నిందలే అని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. బుధవారం అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా.. ఆత్మహత్యలకు గల కారణాలు, నివారణ మార్గాలపై ప్రత్యేక కథనం.

–అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

02



## ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

- విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం
- రాష్ట్ర అటవీ మంత్రి కొండా సురేఖ
- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాల అందజేత

02

కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే..

## నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

- కొత్త కార్యవర్గంతో బీజేపీ అధికారంలోకి రాదు..
- నేనెప్పటికీ బీజేపీ నేతనే..
- నేనుసెక్యులర్ వాదిని కాదు..
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

05



నవంబర్ 10 నుంచి

## ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ

- హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్
- ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహణపై సమావేశం

04



# చిల్లర రాజకీయాలు మానుకోవాలి

## : కాంగ్రెస్ నాయకుడు కుమారస్వామి



అక్షర దర్బార్, శాయంపేట : మైలారం చెరువులో మట్టి దొంగతనం చేసిన వారు, నాణ్యతలేని డ్రైనేజీ పనులు చేసిన వారే తమపై బురదజల్లడం హాస్యాస్పదమని కాంగ్రెస్ మండల నాయకుడు మసికే కుమారస్వామి అన్నారు. బుధవారం చెరువు కట్ట పరిశీలన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుల ఎదుగుదలను ఓర్చుకోలేకే బీఆర్ఎస్ నాయకులు అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. దళితుల భూములను అక్రమంగా కాజేసిన నాయకుల చరిత్ర బహిర్గతం చేస్తామని, నిజాయితీ ఉంటే ఆక్రమించిన భూములను వెనక్కి ఇచ్చి దళితులకు పంచాలని సవాలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో పథకాల కోసం వసూళ్లు చేసిన వారు అవినీతి రాజకీయం నడిపారని ఆరోపించారు. చెరువు పనులపై తాము ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని, ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై గొంతెత్తడమే తమ కర్తవ్యమని తెలిపారు.

# నడికూడలో ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల



అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండల కేంద్రంలో ఎంపీటీసీ / జడ్పిటిసి పోలింగ్ స్టేషన్లు మరియు ఫైనల్ ఓటర్ లిస్ట్ వివరాలను మండల అభివృద్ధి అధికారి గజ్జెల విమల బహిర్గతం చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 పోలింగ్ స్టేషన్లు10 ఎంపీటీసీ స్థానాలు, 1 జడ్పిటిసి స్థానలకు మొత్తం 27,485 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, గోవిందు నవీన్ కుమార్, ఆపరేటర్ సాగర్, సిబ్బంది రాజేందర్ ఉన్నారు.





**ఆత్మహత్యల నివారణకు పనిచేస్తున్న వన్ లైఫ్ సంస్థ మంగళవారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా అనేక కీలక విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా రోజుకు సగటున 65 కాల్స్ తమ హెల్ప్ లైన్ కు వస్తున్నాయని, గడిచిన పదేళ్లలో సుమారు 1.5 లక్షల ఫోన్ కాల్స్ వచ్చినట్లు పేర్కొంది. ఆత్మహత్యల ఆలోచనలకు నింద, ఒత్తిడి, మౌనం ప్రధాన కారణాలని సంస్థ స్పష్టం చేసింది. ఆత్మహత్య ఆలోచనల్లో దాదాపు 30 శాతం వరకు రిలేషన్ షిప్ సమస్యలే ఉన్నట్టు తేలిందని సంస్థ చెబుతోంది. కుటుంబాల్లో, భార్యాభర్తల్లో గొడవలు, వైవాహిక సమస్యలు చాలా వరకు ఆత్మహత్య ఆలోచనలకు కారణాలని సంస్థ తేల్చి చెప్పింది. దీనితోపాటు అప్పులు, ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్య ఆలోచనలతో వస్తున్నవారి సంఖ్య 25 శాతం వరకు ఉంటుంది.**

# ఒక్క క్షణం.. ఆలోచించండి !

- **సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు..**
- **నిందలు, ఒత్తిళ్ల కారణంగా పెరుగుతున్న సూసైడ్స్**
- **ఘటనల్లో 30శాతం ఘటనలకు కుటుంబ కలహాలే కారణం**
- **తాజాగా వన్‌లైఫ్ సంస్థ వెల్లడించిన గణాంకాల్లో విస్తుపోయే విషయాలు**
- **సంస్థకు సంబంధించిన హెల్ప్‌లైన్‌కు పదేళ్లలో 1.5 లక్షల ఫోన్‌కాల్స్**
- **రోజుకు సగటున 65 కాల్స్.. ప్రభుత్వాలను చొరవ చూపాల్సిందే..**
- **నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం**

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : వరంగల్‌లోని గిర్మాజీ పేటకు చెందిన ఎంబీఏ విద్యార్థి పోలుసాయి రమణ వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఓ రాజకీయ నాయకుడి వేధింపులతో నల్లబెల్లి తహసీల్దార్ కార్యాయలంలో జూనియర్ అసిస్టెంట్ కల్పన ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇవి తాజా ఘటనలు మాత్రమే.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిత్యం ఏదో ఒకచోట ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఘటనల వెనుక కారణం ప్రధానంగా మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, ఎదుటి వారు వేసే నిందలే అని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. బుధవారం అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా.. ఆత్మహత్యలకు గల కారణాలు, నివారణ మార్గాలపై ప్రత్యేక కథనం.

### - అకాడమిక్ విద్యలో..

విద్య, వృత్తిపరమైన ఒత్తిడితో వస్తున్న ఫోన్‌కాల్స్ 22 శాతం వరకు ఉంటున్నాయని సంస్థ పేర్కొంది. విద్యార్థులు, వృత్తి నిపుణులు తరచు తమకు పరీక్షలు, వృత్తిపరమైన సమస్యలు, పని వాతావరణం సరిగా ఉండకపోవడం లాంటి సమస్యలతో సతమతమవుతూ.. విఫలం అవుతున్నామనే భయం, అంచనాలను అందుకోలేకపోతున్నామని, తమ మీద తమకే అనుమానం వచ్చి, ఆందోళనతో ఆత్మహత్య ఆలోచనలవైపు మళ్లుతున్నారని చెబుతున్నట్టు సంస్థ పేర్కొంది. దీనితోపాటు.. మానసిక ఆరోగ్య సమస్యలతో 10 శాతం, సామాజిక సమస్యలతో 12 శాతం వరకు తమకు వచ్చే ఫోన్‌కాల్స్ ఉంటున్నాయని సంస్థ వెల్లడించింది. హైదరాబాద్ కేంద్రంగా ఆత్మహత్యల నివారణకు పనిచేస్తున్న వన్‌లైఫ్ సంస్థలో 120 మంది వరకు వలంటీర్లు పనిచేస్తున్నారు. వీరిలో విభిన్న నేపథ్యాలున్న మహిళలే 75 శాతం వరకు ఉన్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌తో సహా.. 15 భారతీయ భాషల్లో వన్‌లైఫ్ సంస్థ సేవలు అందిస్తోంది. ఏడాదికి సగటున 23 వేల కాల్స్ చొప్పున గడిచిన పదేండ్ల కాలంలో సుమారు 1.5 లక్షల కాల్స్ వన్‌లైఫ్ సంస్థకు రావడం గమనార్హం.

### - యువతే ఎక్కువ..

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 7 లక్షల మందికిపైగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీరిలో 15 నుండి 29 ఏళ్ల మధ్య వయసు వారే ఎక్కువగా ఉన్నారు. రోడ్డు ప్రమాదాల తర్వాత ఈ వయసు వారి మరణాలకు ఆత్మహత్యలే రెండో ప్రధాన కారణం కావడం ఆందోళన కలిగించే విషయం. భారతదేశంలో ప్రపంచ ఆత్మహత్యల్లో 20% వరకు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని అరికట్టడానికి ప్రజలందరూ ముందుకు రావాలని, ఒకరికొకరు మద్దతుగా నిలవాలని సంస్థ పిలుపునిచ్చింది. వన్‌లైఫ్ సంస్థ అధ్యయనం ప్రకారం, ఆత్మహత్య ఆలోచనలతో సంప్రదిస్తున్న వారిలో దాదాపు 30 శాతం మంది రిలేషన్‌షిప్ సమస్యలతో బాధపడుతున్నారు. కుటుంబంలో గొడవలు, వైవాహిక సమస్యలు, ప్రేమ వైఫల్యాలు దీనికి ప్రధాన కారణంగా ఉంటున్నాయి. దీనితోపాటు, ఆర్థిక సమస్యలు, అప్పుల కారణంగా ఆత్మహత్య ఆలోచనలు వస్తున్న వారి సంఖ్య 25 శాతం వరకు ఉంది. విద్య, వృత్తిపరమైన ఒత్తిడితో వచ్చే ఫోన్‌కాల్స్ 22 శాతం వరకు ఉంటున్నాయి. .

### - నివారణకు మార్గాలు..

ఆత్మహత్యలను నివారించాలంటే, ఆత్మహత్యల గురించి సమాజంలో బహిరంగ చర్చ జరగాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఆత్మహత్య ఆలోచన ఉన్నవారి ప్రవర్తనను పసిగట్టడం, వారికి ఎమోషనల్ ఫస్ట్ ఎయిడ్ ఇవ్వడం ముఖ్యం. అంటే, వారి బాధను ఓపికగా వినడం, సానుభూతి చూపించడం, ధైర్యం చెప్పడం ద్వారా ఆత్మహత్య ప్రయత్నాలను తగ్గించవచ్చు. అలాగే, జీవితంపై ఆశను పెంచుకునేలా ప్రోత్సహించడం, కష్టాలను ఎదుర్కొనే మనోధైర్యాన్ని కలిగించడం అవసరం. ముఖ్యంగా, పాఠశాలలు, కళాశాలల్లో మానవీయ విలువలు, మానసిక శాస్త్రాన్ని పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం పెంపొందుతుంది. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు కలిసి కట్టుగా పనిచేయాలని నిపుణులు సూచిస్తున్నారు.



# ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

- **విడతల వారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం**
- **రాష్ట్ర అటవీ మంత్రి కొండా సురేఖ**
- **లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాల అందజేత**

అక్షరదర్బార్, వరంగల్: ప్రతి పేద ఇంటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర అటవీ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడికి రూ.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకోవాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు.

# వారోత్సవాలను విజయవంతం చేయాలి

అక్షర దర్బార్, నర్సంపేట: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నాటి వీరోచిత త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలని ఎంసీపీఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా కార్యదర్శి కుసుంబ బాబురావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజాసాహెబ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 12న తొర్రూరులో జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ..



అక్షర దర్బార్, కాటారం : ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. కాటారం మండలం చిధినేపల్లి గ్రామంలో మంతెన రాములు, దేవరంపల్లి గ్రామంలో తూర్పాటీ రమేష్, రేగూల గూడెం గ్రామంలో చిగురు బాలమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, కాటారం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్,యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# 12న మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

**ఎంఈఓలు యస్.రాజు, వేల్పుల ప్రభాకర్**



అక్షర దర్బార్, రేగొండ: కొత్తపల్లి గోరి, రేగొండ మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఈనెల 12 నుండి మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు  మండల విద్యాశాఖ అధికారులు సట్కూరి రాజు, వేల్పుల ప్రభాకర్ లు తెలిపారు. రెండు మండలాలకు చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కొత్తపల్లి గోరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆటల, పోటీలు,నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అండర్ 14,  17 విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, పోటీలు కలవు. పోటీలో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులు 12వ తారీఖున  కొత్తపల్లి గోరి  హై స్కూల్ లో హాజరుకావాలని ఎంఈఓలు సూచించారు.





## యూరియా కోసం

# మళ్లీ రోడ్డెక్కిన రైతులు

- రెండు కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్..
- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : ఏవో శ్రీనివాస్

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో యూరియా కోసం రైతులు మళ్లీ రోడ్డెక్కారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో పంపిణీ చేసే యూరియా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 3 గంటల నుంచే రైతులు, మహిళలు పరకాల వ్యవసాయ మార్కెట్ వద్ద బారులు తీశారు. అయితే ఎరువు అందకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రేన్ మార్కెట్ ముందు ధర్నాకు దిగారు. రైతులు “సీఎం డౌన్ డౌన్” అంటూ నినాదాలు చేశారు. దీనితో హనుమకొండ–పరకాల రహదారి మీద రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాల రాకపోకలు తీవ్రంగా అడ్డంకి పడ్డాయి.

యూరియా కొరత లేకుండా చూడాలి.

“కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రుణమాఫీ ఇవ్వకపోయినా మేము ధర్నాకు దిగలేదు. కానీ ఇప్పుడు బిడ్డలాంటి పంటలు చెడిపోతున్నాయి. అందుకే ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. తెలంగాణలో ఎంత భూమి ఉందో ప్రభుత్వానికి తెలుసు. అయితే ఎందుకు సరిపడా యూరియా పంపిణీ చేయడం లేదు?” అని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపోను యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

### అధికారుల భరోసా

**మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్**

“రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. టోకెన్ తీసుకున్న రైతులకు బుధవారం యూరియా ఇవ్వబడుతుంది. గురువారం నడికూడ మండలానికి, ఆగ్రోస్‌కి యూరియా పంపిణీ జరుగుతుంది. పరకాలకు కూడా యూరియా దిగుమతి అవుతోంది. గ్రామాల రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్లు ఇస్తున్నారు. అందువల్ల రైతులు అవసరమైన యూరియా తప్పనిసరిగా అందుకుంటారు” అని స్పష్టం చేశారు.

# రాజీ మార్గమే రాజమార్గం..

- జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి
- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే





అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. ఈనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న, రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న కేసులలో ఇరువర్గాలు రాజీపడాలని ఆయన కోరారు. క్షణికావేశంలో జరిగే తప్పులను సరిదిద్దుకోవడానికి, అనవసర గొడవలను నివారించడానికి లోక్ అదాలత్ ఒక మంచి అవకాశం అని ఎస్పీ పేర్కొన్నారు. రాజీ పడదగిన కేసులు: క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసుల్లో ఇరువర్గాలు రాజీపడవచ్చని తెలిపారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలని ఎస్పీ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.





# గిరిజనేతరుల కబ్జాలో ఉన్న భూములను స్వాధీన పరచాలి

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం:గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీన పరచాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షుడు తాటి లక్ష్మణరావు డిమాండ్ చేశారు.ఈ మేరకు స్థానిక తాసిల్దార్ వేణుగోపాలకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మండల కేంద్రంలో సర్వే నెంబర్ 69లోని ప్రభుత్వ భూమిని ఎల్టిఆర్, 1/70 చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులు క్రయవిక్రయాలు జరుపుతున్నారని ఆరోపించారు. గతంలో ఐఏఎస్ అధికారులు ప్రభుత్వ భూమిగా గుర్తించినా రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ప్రభుత్వ భూములపై కబ్జాలు ఆగిపోవాలంటే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుడుముల నిరంజన్, ఉండం రాజేంద్రప్రసాద్, పూనెం నాగరాజు, కోరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ యూరియా తీవ్ర కొరత

**తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన వరికేల**



అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా నడికూడ మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఈ సమస్యపై ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షుడు వరికల కిషన్‌రావు స్థానిక తహసిల్దార్ రాణికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు ఎదుగుదల దశలో ఉన్నాయని, ఈ తరుణంలో యూరియా అత్యవసరం అయినప్పటికీ సరఫరా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంటలు ఎర్రబారుతూ ఎదుగుదల తగ్గిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని వివరించారు. తహసీల్దార్ వెంటనే స్పందించి అధికారులు, సంబంధిత విభాగాలతో చర్చించి రైతులకు న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ఆయనతోపాటు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట

# మున్సిపల్ ఫ్లోర్ లీడర్



అక్షర దర్బార్, నర్సంపేట :  పట్టణంలోని 22 డివిజన్ కు చెందిన మార్త రాజేష్–అశ్విని దంపతుల కుమార్తె నిత్యశ్రీ శారీ ఫంక్షన్ పట్టణంలోని పద్మశాలి గార్డెన్ లో జరిగగా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.



# దళిత వీర్ అవార్డు అందుకున్న రమేష్

అక్షరదర్బార్, హనుమకొండ: దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ దళిత వీర్ అవార్డును అందుకున్నారు. దళిత బహుజన ఫ్రంట్  ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి అధ్వర్యంలో చుండూర్ దళిత పల్లే వీరుడు కొమ్మర్ల అనిల్ కుమార్ 34 వ వర్ధంతి సందర్భంగా పల్లేవీరుల మహోత్సవం బుధవారం గుంటూరులో జరిగింది. డాక్టర్ అంబేద్కర్ బావజాలంతో మానవ గౌరవం, సాధికారత కోసం  పని చేస్తున్న సామాజిక ఉద్యమ నేత రౌతు రమేష్ కు దళిత వీర్ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య, మాజీ మంత్రి డొక్కా మాణిక్య ప్రసాద్ అందజేశారు. ఈ మహోత్సవంలో డీబీఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం బాగ్యరావు, జాతీయ కార్యదర్శి పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 10 నుంచి ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహణపై సమావేశం

అక్షరదర్బార్, హనుమకొండ: ఆర్మీలో చేరేందుకు గత కొన్ని నెలల క్రితం ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహించగా అందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నవంబర్ 10 నుంచి 23వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీని ఆర్మీ అధికారులు నిర్వహిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ గురించి ఆర్మీ అధికారులు జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో సమావేశమై ర్యాలీ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని ఆర్మీ రిక్రూట్మెంట్ కల్నల్ సునీల్ యాదవ్ మాట్లాడుతూ ఆర్మీలో అగ్ని వీర్ నియామకాల కోసం గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు. ఈసారి హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీలో అగ్ని వీర్ ల నియామకాల ఇప్పటికే దరఖాస్తు ఆన్లైన్ విధానంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 9వేల మంది వరకు అభ్యర్థులు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రన్నింగ్ టెస్ట్ తో పాటు శారీరక సామర్థ్య పరీక్షలు, మెడికల్ టెస్ట్, విద్యార్హతల ధ్రువ పత్రాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. నవంబర్ 10 నుంచి 23 వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటునందించాలని అన్నారు. స్టేడియంలో ట్రాక్ తో పాటు బ్యారికేడింగ్, టెంట్లు, షామియానాలు, విద్యుద్దీపాలు, సీసీ కెమెరాలు, జనరేటర్, మొబైల్ టాయిలెట్స్, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ బందోబస్తు, మెడికల్ టీం, అగ్నిమాపక, 108 వాహనాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని ఆర్మీ అధికారులకు వివరించారు. రాష్ట్రంలో గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించగా ఈ ఏడాదిలో హనుమకొండ జిల్లాలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించే అవకాశం దక్కడంతో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, ఆర్మీ మేజర్ ప్రకాష్ రాయ్, ఆర్మీ అధికారులు గురు దయాల్ సింగ్, సుభాష్, వీవీ నాయుడు, వినోద్ కుమార్ శర్మ, మనీష్ కుమార్, ఆర్డీఓ రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, సీపీఓ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నిక బరిలో గోపీనాథ్ సతీమణి సునీత

- దాదాపు ఖరారు చేసిన బీఆర్ఎస్?
- హీటెక్కనున్న జూబ్లీహిల్స్ బై ఎలక్షన్

అక్షరదర్బార్, హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత బరిలో దిగనున్నారు. ఈ స్థానానికి ఆమె పేరును బీఆర్ఎస్ పార్టీ దాదాపుగా ఖరారు చేసింది. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ సహా పలువురు టికెట్ ఆశించినప్పటికీ, పార్టీ నిర్వహించిన సర్వేల్లో సునీతకే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. సానుభూతి సెంటిమెంట్ పార్టీకి కలిసి వస్తుందని భావిస్తోంది. ఇప్పటికే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమె అభ్యర్థిత్వాన్ని పరోక్షంగా వెల్లడించారు. ఈ రోజు తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశానికి సునీతను ఆహ్వానించడం, ఆమె సమక్షంలోనే ఉప ఎన్నిక సన్నాహక సమావేశం నిర్వహించడంతో ఈ వార్తకు మరింత బలం చేకూరింది.







నల్లబెల్లి రజక సంఘం ఆధ్వర్యంలో..



నల్లబెల్లి బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో..



కాటారంలో..

# గడీల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన వీర వనిత ఐలమ్మ

- ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్ శాయంపేట : గడీల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారపెల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, చిందం రవి, నిమ్మల రమేష్, రాజ్ కుమార్, రాజు, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

శాయంపేట బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మారపెల్లి మోహన్ ఐలమ్మ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించినారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంగాల నారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, గ్రామ అధ్యక్షులు గాదె రాజేందర్, మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి,



నివాళులర్పిస్తున్న దూదిపాల బుచ్చిరెడ్డి

సీనియర్ నాయకులు గడిపె విజయ్, కరుణ్ బాబు, అశోక్ , ప్రశాంత్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో

అక్షర దర్బార్, నల్లబెల్లి: నల్లబెల్లి మండల కేంద్రంలోని రామాలయం వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. రజక సంఘం అధ్యక్షుడు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రజక సంఘం డివిజన్ అధ్యక్షుడు నాగెల్లి మొగిలి, బీసీ సంఘాల నాయకులు సిహెచ్. కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, మాజీ సర్పంచ్ రాజారామ్, బీసీ సంఘం అధ్యక్షుడు సామల దేవేందర్, కాంగ్రెస్ నాయకుడు బత్తిని మహేష్, సిపిఎం నాయకుడు బొడిగ సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు భూస సదయ్య, వైనాల మధు తదితరులు



పాల్గొని ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు.

## ఐలమ్మ ఆశయాలను సాధిస్తాం

చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించడం అంటే బహుజనులు అధికారంలోకి రావడమేనని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి మండలంలోని వెనకాలపల్లి గ్రామంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల: తెలంగాణలో తొలి బూ పోరాటానికి తెర లేపిన మహిళా ఉద్యమకారిణి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పరకాల మండల పరిషత్ కార్యాలయంలో యంపీడీఓ పెద్ది ఆంజనేయులు మరియు సిబ్బంది వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర సిబ్బంది పాల్గొన్నారు.

## కాటారంలో..

అక్షర దర్బార్, కాటారం: భూమికోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కాటారం సెంటర్లో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాటారం రజక సంఘం అధ్యక్షులు పున్నం రాజయ్య, మూసాపురి నర్సయ్య, ఐలయ్య, పున్నం శంకర్, లచ్చయ్య, సుమన్, పెనగొండ రాజయ్య, పైడాకుల సురేష్, కళ్లగుంట సురేష్, రామిళ్ల కిరణ్, ఆత్మూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి : తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర విశేషమైనదని, ఆమె మహిళా చైతన్యం, శక్తికి ప్రతీక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గం చూపారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే



వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# కామ్రేడ్ పరికిరాల భూమయ్య
# త్యాగాలు ఆదర్శం

**: వల్లెపు ఉపేందర్ రెడ్డి**

అక్షర దర్బార్, శాయంపేట :కామ్రేడ్ పరికిరాల భూమయ్య రెండవ వర్ధంతి సందర్భంగా శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో స్తూపం వద్ద ఎంసీపీఐ (యూ) పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంసీపీఐ (యూ) కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, భూమయ్య చిన్న వయసులోనే పేదల పక్షాన పోరాటం ప్రారంభించి, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగి, జీవితాంతం కార్పొరేట్, భూస్వామ్య, దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. అనారోగ్యాన్ని లెక్కచేయకుండా పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆయన త్యాగాలు ఆదర్శమని అన్నారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్. రెడ్డి హంసరెడ్డి, సహాయ కార్యదర్శి నీల రవీందర్, ఇతర జిల్లా కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# బీసీల రాజ్యాధికారమే
# బీఎస్పీ లక్ష్యం

అక్షర దర్బార్, టేకుమట్ల: బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఈసీ సమావేశం టేకుమట్ల మండల కేంద్రంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మాన్యవర్ కాన్షిరామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే BSP లక్ష్యమని తెలిపారు. “స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్లను కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ అడ్డుకోవడం దొంగ నాటకం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అప్రమత్తంగా ఉండాలి” అని పిలుపునిచ్చారు.మాజీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి మాట్లాడుతూ, ఆర్టికల్ 340 ప్రకారం ఏర్పడిన కలేల్‌కర్ కమిషన్, మండల్ కమిషన్ రిపోర్టులు బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబడ్డారని స్పష్టం చేశాయని చెప్పారు.



# జూబ్లీహిల్స్ నుంచే
# బీఆర్ఎస్ జైత్రయాత్ర

- మేం ఓటర్ల మద్దతుతో గెలుస్తాం..
- కాంగ్రెసోళ్లు ఓటుకు రూ.5 వేలు ఇచ్చి గెలవాలనుకుంటున్నారు.
- బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



అక్షరదర్బార్, హైదరాబాద్ : అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరగనుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు నివాళిగా ఈ ఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ నుంచే భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలి" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ఓటుకు రూ.5 వేలు ఇస్తే గెలుస్తామని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఉపఎన్నిక కోసం తాము సర్వేలు చేయిస్తున్నామని, కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నామని చెప్పారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలని, అర్హులైన వారి పేర్లు చేర్చాలని సూచించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ తన సత్తా చూపాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. తన భర్త గోపీనాథ్‌లాగే తనకు కూడా అండగా నిలవాలని ఈ సందర్భంగా సునీత కార్యకర్తలను కోరారు.

# కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే..
# నేనూ రాజీనామా చేస్తా

- కొత్త కార్యవర్గంతో బీజేపీ అధికారంలోకి రాదు..
- నేనెప్పటికీ బీజేపీ నేతనే..
- నేను సెక్యులర్ వాదిని కాదు..
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



అక్షరదర్బార్, హైదరాబాద్: ‘కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. బీజేపీ నేతలు నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని నాశనం చేస్తున్నదెవరో మరోసారి చెబుతా` అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. `ఢిల్లీ పెద్దలు నాకు తరచూ ఫోన్ చేసి మాట్లాడతారు. నాకు ఎప్పటి నుంచో కేంద్రంలోని పెద్దల ఆశీర్వాదం ఉంది. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతా. నేను ఎప్పటికీ బీజేపీ నేతనే. సెక్యులర్ వాదిని కాదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో చేరను. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు నన్ను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫోన్ చేసి మందలించారు. నేను చేసే కామెంట్స్ పార్టీపై కాదు.. కొందరు నేతలపై మాత్రమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఢిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా’ అని స్పష్టం చేశారు.



# వ్యసనాలకు
# దూరంగా ఉండాలి

అక్షరదర్బార్, హనుమకొండ: భీమారం గౌతమ్ జూనియర్ కాలేజీలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జరిగింది. కమ్యూనిటి ఎడ్యుకేటర్ అలువాలా తేజస్వి మాట్లాడుతూ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, అపరిచితులు ఇచ్చే ఆహార పదార్థాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా మత్తు పదార్థాల వాడకాన్ని గమనిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908, మత్తు నుంచి బయటకు రావాలి అనుకునే వారు 14446కు సంప్రదించాలని తెలిపారు. కేయూ ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతు సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని, తెలియని నెంబర్లకు ఫోటోలు వీడియోలు పంపకూడదని అన్నారు.



# రోడ్ల అభివృద్ధికి
# ప్రభుత్వం కృషి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వెల్లడి
- రూ.14.75 కోట్లతో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అక్షరదర్బార్, రేగొండ భూపాలపల్లి నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లు, గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించారు. రూ.14.75 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరి మండలం సుల్తాన్ పూర్ లో సుల్తాన్ పూర్ గ్రామం నుంచి కొత్తపల్లి (వయా వెంకటేశ్వర్లపల్లి, కోనరావుపేట) గ్రామం వరకు సీఆర్ఆర్ నిధులు రూ.450 లక్షలు, ఐటీడీఏ నిధులు రూ.275 లక్షలతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు.

**- రేగొండ మండలంలో..**

భాగిర్దిపేట గ్రామంలో ఊరకుంట మత్తడి నుంచి వ్యవసాయ పొలాల వరకు రోడ్డు రూ.30 లక్షలు, గూడెపల్లి గ్రామంలో గూడెపల్లి నుంచి పొనగండ్ల వరకు రూ.160 లక్షలతో రోడ్డు, కొడవటంచ గ్రామంలో రూ.29 లక్షలతో కొత్తగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు. దమ్మన్నపేట గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు రూ.4.95 లక్షలతో శంకుస్థాపన చేశారు.

**- కొత్తపల్లిగోరి మండలంలో..**

వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో మైదాకులపల్లి నుంచి బుగులోనిజాతర వరకు రూ.150 లక్షలతో బీటీ రోడ్డు, సూరవాడ నుండి ఎరుకలివారి కుంట వరకు వయా శ్మశానవాటిక రోడ్డు రూ.30 లక్షలు, సుల్తాన్ పూర్ తాటివనం నుంచి వ్యవసాయ పొలాల వరకు రోడ్డుకు రూ.50 లక్షలు, కొత్తపల్లిగోరిలో కొమ్మాల చెరువు నుంచి వాగు వరకు రోడ్డుకు రూ.20 లక్షలు, పప్పుల రవి పొలం నుంచి రావుల బాపురావు పొలం వరకు రోడ్డుకు రూ.40 లక్షలు, నిజాంపల్లి గ్రామంలో గూడ పైడి ఇంటి నుంచి ఓదెల అశోక్ పొలం వరకు రోడ్డుకు రూ.40 లక్షలు, చిన్నకోడెపాకలో బండి మల్లయ్య ఇంటి నుంచి మాటు వరకు రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

### ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్
విప్లవంలో
భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం
QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా
వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915